ప్రపంచ మేధావి అంబేడ్కర్

ఊరూరా రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని పలువురు కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించగా.. ఇంకొన్ని మండలాల్లో అంబేడ్కర్ విగ్రహాలు ఆవిష్కరించారు.

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పునరంకితమవ్వాలని వక్తలు పిలుపునిచ్చారు.

వేంసూరు: అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యాన ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించగా, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జయంతి నిర్వహించారు.

కల్లూరురూరల్: అంబేడ్కర్ జయంతిని కల్లూరు మండలవ్యాప్తంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తల్లాడ: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అన్నారుగూడెంలో ఎంఆర్‌పీఎస్, అంబేడ్కర్ యువజన సమితితో పాటు మండల కేంద్రంలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యానే కాక ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. ఎస్‌ఐ కొండల్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

కల్లూరు: మండలంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బోనకల్: మండలంలోని అన్ని గ్రామాలలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. తహసీల్‌లో తహసీల్దార్ పున్నంచందర్, జీపీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించగా రావినూతలలో సీపీఎం ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. నాయకులు బానోతు కొండ, బీ.పీ.నాయక్, గాలి దుర్గారావు, బంధం నాగేశ్వరరావు, గల్లా సత్యనారాయణ, సురేశ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండల వ్యాప్తంగా వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యాన అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నర్సింహారావుతో పాటు ఎస్‌ఐ పి వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు కోట లోకేశ్వరరావు, కూరపాటి ప్రభాకర్, మద్దాల ప్రభాకర్, శీలం ప్రతాపరెడ్డి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

వైరా: వైరా 14వ వార్డులో జై భీమ్ యూత్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆవిష్కరించారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, కట్ల రంగారావు, గరిడేపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు, కూడళ్లలో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

ఏన్కూరు : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలో పలుపార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తిమ్మారావుపేటలో బుర్ర తిరుపతయ్య ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మోత్కూరు వెంకటేశ్వరావు ఆవిష్కరించగా అన్నదానం ఏర్పాటుచేశారు.

కారేపల్లి: అంబేడ్కర్ జయంతి సందర్భంగా కారేపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించాక ఆయన సేవలను కొనియాడారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న 15వ బెటాలియన్ అదనపు కమాండెంట్ అంజయ్య


వేంసూరు: నివాళులర్పిస్తున్న నాయకులు


తల్లాడ: అన్నారుగూడెంలో..


మధిర: అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో విద్యుత్ ఏడీఈ అనురాధ, ఉద్యోగులు


బోనకల్: రావినూతలలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


వైరా: అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు


వైరా: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు


సత్తుపల్లిటౌన్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు


కల్లూరురూరల్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీఓ రాజేంద్రగౌడ్


కల్లూరు: అంబేడ్కర్‌నగర్‌లో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


ఎర్రుపాలెం: పెద్దగోపవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


చింతకాని: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు


ముదిగొండ: పెద్దమండవలో..


వైరారూరల్: అష్టగుర్తిలో..


కొణిజర్ల: పెద్దగోపతిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు


ఏన్కూరు: తిమ్మారావుపేటలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం


కారేపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

గ్యాస్ ధర పెంపుపై ఆందోళన



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పెనుబల్లి: కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తుల ధర తగ్గించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వీఎం బంజరలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలపగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ మాట్లాడారు. పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులపై భారం మోపుతున్న కేంద్రం.. సంపన్నులకు మాత్రం దోచిపెడుతోందని ఆరోపించారు. నాయకులు గాయం తిరుపతిరావు, మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, చలమాల నర్సింహారావు, నల్లమల అరుణ, ప్రతాప్ కలకోట అప్పారావు, చిరంజీవి పాల్గొన్నారు.

'వక్ఫ్' చట్టాన్ని రద్దు చేయాలని ప్రదర్శన


ప్రదర్శనలో పాల్గొన్న ముస్లింలు

కల్లూరు: వక్ఫ్ సవరణ చట్టం 2025ను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కల్లూరులో సోమవారం ముస్లింలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి, అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికి కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, దళిత సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సయ్యద్ అలీ, ఎస్కే ముజాహిద్, ఎస్కే కమ్లి, సయ్యద్ ఇషాక్, మహ్మద్ బాబా, ఎస్డీ రవూఫ్, షేక్ ఇమామ్, ఎస్కే ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతువేదికలో 'భూభారతి' ప్రారంభం


సభను వీక్షిస్తున్న అధికారులు, రైతులు

బోనకల్: భూభారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ పోర్టల్‌లో భూవిస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, పేర్ల మార్పులు చేర్పులు తదితర లావాదేవీలు సులభమవుతాయని అధికారులు తెలిపారు. ఏఓ వినయ్‌కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఏఈఓలు, రైతులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్, గాలి దుర్గారావు, నాగసాయి, శాస్త్రి, చేబ్రోలు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన


ముదిగొండ: మాధాపురంలోని వరి పొలంలో పరిశీలిస్తున్న ఏఓ

ముదిగొండ/సత్తుపల్లిరూరల్: ముదిగొండ మండలంలోని పెద్దమండవ, వెంకటాపురం, యడవల్లి, మాధాపురం గ్రామాల్లో అకాల వర్షానికి వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు ఏఓ వేణు, ఏఈఓలు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటనష్టం అంచనా వేశారు. మండలంలో 80 ఎకరాల్లో మొక్కజొన్న, 110 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని ఏఓ తెలిపారు. అలాగే, సత్తుపల్లి మండలం బేతుపల్లిలో దెబ్బతిన్న పంటలను అధికారులు సోమవారం పరిశీలించారు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని చిన్నమండవకు చెందిన పర్చగాని సైదులు, సతీష్, తిరుమలరావు, నాగమణిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. గోడకు కట్టిన పరదా విషయమై పర్చగాని రజినితో సైదులు, సతీష్, తిరుమలరావు, నాగమణి గొడవ పడి ఆమెను కొట్టారు. దీంతో బాధితురాలి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

తడిచిన పంటంతా ప్రభుత్వమే కొనాలి


కొణిజర్ల: మక్కలను పరిశీలిస్తున్న నాయకులు

మధిర/కొణిజర్ల/వైరారూరల్: అకాల వర్షంతో తడిచిన మక్కలు, ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేశ్ డిమాండ్ చేశారు. కొణిజర్లలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాయకులు పరిశీలించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. పంట చేతికందే దశలో ప్రకృతి కన్నెర్ర చేసినందున రైతులను ఆదుకోవాలన్నారు. సంఘం నాయకులు తండు సోమయ్య, తోటపల్లి సీతారాములు, కొమ్మిన్ని వెంకయ్య, అడపా వెంకటేశ్వర్లు, ఆదిరెడ్డి, కృష్ణయ్య, జానకీరామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే, వైరా మండలంలోని పలు గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తదితరులు పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా రైతులకు గన్నీ సంచులు అందించకపోవడంతో అకాల వర్షం కారణంగా నష్టపోయినందున ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, మాగంటి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, మధిర మండలం మల్లారం తదితర గ్రామాల్లో వర్షంతో తడిసిన పంటలను సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు పరిశీలించి మాట్లాడారు. మిర్చి రైతులు ఇప్పటికే ధర తగ్గడంతో నష్టపోయినందున తడిసిన పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు మందడపు ఉపేంద్ర, షేక్ ఉద్దండు సాహెబ్, చావా వంశీకృష్ణ, కొంగర విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

సత్తుపల్లిటౌన్: అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా సోమవారం సత్తుపల్లిలోని శ్రీహరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో విష్ణు దర్శనంలో భాగంగా అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామికి పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం ద్రోణంరాజు మల్లికార్జునశర్మ భజనబృందం అయ్యప్ప కీర్తనలు ఆకట్టుకున్నాయి. అర్చకులు వెంకటసురేశ్ ఆచార్యుల ఆధ్వర్యాన పదునెట్టాంబడి మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దోసపాటి అమరలింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, గుండు ఉమా, దురిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మినేని శ్రీనివాసరావు, రేపాకుల శ్రీను, పోలిశెట్టి శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మహాపడిపూజలో పాల్గొన్న భక్తులు

'రజతోత్సవ సభకు తరలివెళ్దాం'


మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఎర్రుపాలెం: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటుకు మూలకారణమైన బీఆర్ఎస్ రజతోత్సవ సభ కొత్త అధ్యాయం లిఖించబోతోందని, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సత్తా చాటాలని సూచించారు. అనంతరం సభ పోస్టర్లను లింగాల కమల్‌రాజ్, కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ శీలం కవిత, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, సంక్రాంతి కృష్ణారావు, కుడుముల మల్లికార్జున్‌రెడ్డి, కాలసాని వెంకటనారాయణ, యరమల రేణుక, శ్రీనివాసరావు, వేమిరెడ్డి నారాయణరెడ్డి, అనుమోలు సాంబశివరావు, షేక్ హుస్సేన్, కొమ్మూర్తి గోపాలరావు, యరమల కృష్ణారెడ్డి, శ్రీపాలశెట్టి తిరుపతిరావు పాల్గొన్నారు.

ఖమ్మం గోశాలకు వరిగడ్డి తరలింపు


వరిగడ్డిని తరలిస్తున్న దోమ ఆనంద్‌బాబు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు తుంబూరు కృష్ణారెడ్డి లారీ గడ్డిని ఖమ్మం గోశాలకు వితరణగా అందించారు. ఈ వాహనాన్ని సోమవారం సత్తుపల్లిలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండీ కమల్‌పాషా, మట్టా చెన్నారావు, కేశవరెడ్డి, మేకా వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్ల యూనియన్ కార్యదర్శిగా రాజశేఖర్

కల్లూరు: సత్తుపల్లి నియోజకవర్గస్థాయి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యదర్శిగా కల్లూరు మండలానికి చెందిన మాగంటి రాజశేఖర్ ఎన్నికయ్యారు. సోమవారం కల్లూరులో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. యూనియన్ కల్లూరు మండల అధ్యక్షుడిగా మట్టూరి శేషయ్య, ప్రధాన కార్యదర్శిగా జానపాటి మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా బానోత్ రమేశ్, సహాయ కార్యదర్శిగా వాడపల్లి సులోమాను, నామ నాగమణి, గౌరవ అధ్యక్షుడిగా వేము రాంబాబు, మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పేలుడు పదార్థాల పట్టివేత

ముదిగొండ: ఎలాంటి అనుమతులు లేకుండా ఇంట్లో నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలను ఎస్‌ఐ అనంతరాములు సిబ్బందితో కలిసి సోమవారం పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. ముదిగొండకు చెందిన పి.రాజు, ఎ.వెంకటేశ్, కె.ప్రసాద్, ఉపేందర్ వద్ద పేలుడు పదార్థాలు ఉన్నాయనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన 2 డిటోనేటర్లు, ఒక నెగ్గర్, 300 జిలెటిన్ స్టిక్స్, పేలుడుకు సంబంధించిన వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, పేలుడు పదార్థాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ముదిగొండ పోలీసులు వెల్లడించారు.

ముగిసిన మారెమ్మ తల్లి తిరునాళ్లు


వేంసూరు: కుంచపర్తిలో అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న మహిళలు


తల్లాడ: అన్నదానం ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు

వేంసూరు: మండలంలోని కుంచపర్తిలో కొలువుదీరిన శ్రీ మారెమ్మ అమ్మవారి తిరునాళ్లు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కుంకుమార్చన నిర్వహించాక పొంగలి సమర్పించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే, వెంకటాపురంలో శ్రీ అంకమ్మ అమ్మవారి తిరునాళ్లు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జల బిందెలు, పూల కప్పెర, రెడ కప్పెర నిర్వహించారు.

తల్లాడలో..

తల్లాడ: మంలంలోని అన్నారుగూడెంలో ఐదు రోజులుగా జరుగుతున్న అంకమ్మ జాతర సోమవారం ముగిసింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన పాట్లేళ్ల ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనువాసరావు, కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపిశెట్టి నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ల దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు, దిరిశాల వెంకటయ్య, గోన వేలాద్రి, నున్నా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలకు చెక్


సత్తుపల్లి: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఉద్యోగులు

సత్తుపల్లి: సత్తుపల్లి అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. తొలుత అమరులైన ఫైర్ సిబ్బందికి నివాళులర్పించారు. ఈ నెల 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ ఎం.వెంకటేశ్వర్లు, డీఓపీ ఎస్కే ఖాజా, ఫైర్‌మెన్లు వి.సతీశ్, ఎం.సతీశ్, హెచ్‌జీ బాబూరావు పాల్గొన్నారు.

వైరాలో..

వైరా: వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారమున్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్ సూచించారు. అగ్ని ప్రమాదాల వారోత్సవాల పోస్టర్లను సోమవారం ఆయన ఆ శాఖ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించాక మాట్లాడారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే, ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉద్యోగులు వీరభద్రం, సురేశ్‌కుమార్, నరేశ్, కె.వీరభద్రం, గోపాల్‌రావు, ప్రకాష్‌రావు, పాల్గొన్నారు.

స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఆర్థిక సాయం

కల్లూరు: స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎస్‌బీఐ ఉద్యోగుల ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఖమ్మంలో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావును సత్కరించారు. ఎస్‌బీఐలో వివిధస్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులంతా ఫౌండేషన్ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు సంతోష్‌కుమార్, శ్రీనివాసరావు, ఎస్కే ఇబ్రహీం, కె.వెంకటేశ్వర్లు, నందస్, కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు